ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి






అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -86 ఆదివారం 8 జూన్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా

# మిగిలిపోవద్దు

- ☛ప్రజల్లోకి వెళ్లండి..కార్యక్రమాలు వివరించండి
- ☛ప్రతి ఒక్కరూ పనితీరు మెరుగు పర్చుకోవాల్సిందే
- ☛కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంచే లాగా వ్యవహరించాలి
- ☛ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా 12న ర్యాలీలు, విజయోత్సవాలు
- ☛పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



**అమరావతి,జూన్7(జర్నలిస్ట్ వార్త):** కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవ హరించాలని కోరారు. శనివారం తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో మిగతావి 2లో

## కూటమి పాలనలో ఆర్థిక స్థితి

# ఆందోళనకరం

☛కాగ్ నివేదికలే ఇందుకు నిదర్శనం ☛వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్



**అమరావతి,జూన్7(జర్నలిస్ట్ వార్త):** చంద్రబాబు కూటమి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళనకరంగా మారిందని వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయని వైఎస్ జగన్ తెలిపారు. కూటమి ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్త వాలను వెల్లడి చేస్తున్నాయని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా కాగ్ నివేదికలను బయటపెట్టారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్ర ఆందోళన కరంగా మారింది. కాగ్ నివేదికలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏప్రిల్ నెలలో జీఎస్టీ వసూళ్లు అత్యధికంగా మిగతావి 2లో

## నా మాటలకు కట్టుబడి ఉన్నా...

- ఇసికి మరోమారు రాహుల్ సమాధానం






## సోనియాకు అస్వస్థత

- సిమ్లా ఆస్పత్రిలో చేరిక

**సిమ్లా,జూన్7(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మిగతావి 2లో

## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
- సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



## తెలుగు రాష్ట్రాల్లో

# విషాద ఘటనలు

- ☛నదిలో గల్లంతయి ఏడుగురు యువకుల మృతి
- ☛ఎపిలో ఒకరు, తెలంగాణలో ఆరుగురు మృత్యువాత



**అల్లూరు/భూపాలపల్లి,జూన్7(జర్నలిస్ట్ వార్త):** తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు చోట్ల రెండు విషాదాలు చోటు చేసుకున్నాయి. నదిలో ఈతకు వెళ్లిన యువకులు గల్లంతు అయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సీలేరు నదిలో సరదాగా నదీ స్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు ప్రవాహ వేగానికి కొట్టుకుపోయారు. అదే సమయంలో స్థానికులు గమనించి నదిలోకి యువకులను కాపాడేందుకు ప్రయత్నించారు. వీరిలో నలుగురు ఒడ్డుకు చేర్చగలిగారు కానీ, అభిలాష్ అనే యువకుడు మాత్రం గల్లంతయ్యాడు. చింతూరు మండలంలోని మోతుగూడెం సమీపంలో ఈ విషాదం సంభవించింది. నదిలో కొట్టుకుపోయిన యువకుడి ఆచూకీ కనిపెట్టేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఇకపోతే అలాగే తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనూ మిగతావి 2లో



## ప్రతి ఒక్కరి సంక్షేమమే

# బీజేపీ ధ్యేయం

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**విజయవాడ,జూన్7(జర్నలిస్ట్ వార్త):** ప్రతి ఒక్కరి సంక్షేమమే బీజేపీ ధ్యేయం అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో బీజేపీ జిల్లా వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా మిగతావి 2లో

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా..?

- ఇంత దిగజారుడు రాతలతో పైశాచికానందమా
- అమరావతి తల్లుల శాపం తగలక మానదు
- జగన్ వెంటనే క్షమాపణలు చెప్పాలి:
- మంత్రి లోకేశ్ ట్వీట్



**అమరావతి,జూన్7(జర్నలిస్ట్ వార్త):** అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పు బట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచు కుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు.రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ మిగతావి 2లో

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న

# ఎన్‌కౌంటర్

- తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం



## రాష్ట్రంలో గాడితప్పిన

# వ్యవస్థలు

- ☛రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది
- ☛రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల



# కూటమి పాలనలో ఆర్థిక స్థితి ఆందోళనకరం

(మొదటి పేజీ తరువాయి)

రూ.3,354 కోట్లు- ఉన్నట్లు-గా ప్రభుత్వం ప్రకటన చేసింది. కానీ, ఇది అబద్ధమని కాగ్ నివేదిక వాస్తవ లెక్కలను ప్రకటించింది. 2024 ఏప్రిల్‌తో పోల్చితే 2025 ఏప్రిల్‌లో ప్రభుత్వ ఆదాయం ఏకంగా 24.20 శాతం తగ్గింది. ఈ వాస్తవాలను కాగ్ నివేదిక బయట పెట్టగానే ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరించింది. ఏప్రిల్ విషయాలు చెప్పకుండా మే నెలలో జీఎస్టీ ఆదాయాలు రికార్డు స్థాయిలో పెరుగుతాయంటూ ప్రభుత్వం ప్రకటనలు చేస్తుంది. సర్దుబాటు-కారణంగా కేంద్రం నుంచి రావాల్సిన రూ.796 కోట్లు-తగ్గిందనీ, అందువలన జీఎస్టీ ఆదాయాలు తగ్గాయని ప్రకటించింది. నిజానికి సర్దుబాట్లన్నీ లెక్కించిన తర్వాతనే నికర జీఎస్టీని లెక్కగడతారు. కానీ, జీఎస్టీ ఆదాయాల గురించి కాగ్ నిజాలను వెలుగులోకి తేగానే దాన్ని కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలను చేస్తోంది. టీడీపీ ప్రభుత్వం చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా కాగ్ నివేదికలు వాస్తవాలను వెల్లడి చేస్తున్నాయి. దాన్ని బట్టి చూస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మందగమనంలో ఉంది. గతేడాదితో పోల్చితే పన్ను ఆదాయాలు 12.21 శాతం తగ్గాయి. పన్నేతర ఆదాయాలు 22.01 శాతం తగ్గాయి. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మరింత ఆందోళన కలిగించే అంశం' అని చెప్పుకొచ్చారు.

# నా మాటలకు కట్టుబడి ఉన్నా...

## - ఇసికి మరోమారు రాహుల్ సమాధానం




**న్యూఢిల్లీ,జూన్7(జర్నలిస్ట్ వార్త):** మహారాష్ట్రలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందంటూ రాహుల్ గాంధీ శనివారం నాడు సంచలన ఆరోపణలు చేశారు. అయితే ఆయన ఆరోపణలు నిరాధారమని ఎన్నికల కమిషన్ కొట్టిపారేసింది. ఈసీ స్పందించిన కొద్దిసేపటికే తిరిగి రాహుల్ స్పందించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన కీలక డేటాను బహిరంగం చేయాలని ఈసీని డిమాండ్ చేశారు. తీవ్రమైన అంశాలపై ఎగవేత ధోరణిలో ఈసీ స్పందించిందని, కమిషన్ తన విశ్వసనీయతను పునరుద్ధరించుకునేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# సోనియాకు అస్వస్థత

(మొదటి పేజీ తరువాయి)

మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియా చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

## - తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం

**రాయ్‌పూర్,జూన్7(జర్నలిస్ట్ వార్త):** ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీ-ఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.



# వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు. ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు. అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీ-లు, రాష్ట్ర కమిటీ-లను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా దేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు- సీఎం చంద్రబాబు తెలిపారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడి నా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికివందనం నగదు తల్లులకు అందిస్తాం చంద్రబాబు తెలిపారు.

# బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

- ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది
- సిఎం రేవంత్ కూడా జలవనరుల శాఖను కలవాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,జూన్7(జర్నలిస్ట్ వార్త):** బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది.. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ముందుకెళ్తాం అన్నారు. బీజేపీ నేతగా ఈటల రాజేందర్ ను కాళేశ్వరం కమిషన్ ముందుకు వెళ్లలేదు.. గత ఆర్థిక మంత్రిగా ఈటల విచారణకు వెళ్లారు.. బీజేపీ స్టాండ్ చెప్పాలని కమిషన్ అడగలేదు.. ఆర్థిక మంత్రిగా ఏం జరిగిందో ఈటల కమిషన్ ముందు వివరించారు.. ఇక, తుమ్మల నాగేశ్వర్ రావు ఆల్ పార్టీ మంత్రి.. బీఆర్ఎస్, టీడీపీ, కాంగ్రెస్ పార్టీలలో మంత్రిగా పని చేశారని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దేశంలో గత 11 ఏళ్లుగా సుపరిపాలన సాగుతోందని, అందుకే యావత్ ప్రపంచం భారత్ వైపు చూస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధాని మోదీ చేపట్టిన కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా వివరించాలని, వ్యతిరేక ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని భాజపా శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణకు కేంద్రం అన్ని రంగాల్లో నిధులిచ్చిందని తెలిపారు. ఉగ్రవాదుల చేతుల్లో వందలమంది చనిపోతే గతంలో కాంగ్రెస్ స్పందించలేదు. ఉగ్రవాదులు పర్యాటకులను చంపితే 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు చేశాం. తెలంగాణ రాష్ట్రాన్ని రక్షించే పార్టీ భాజపా. కాంగ్రెస్, భారాసలు ప్రజలకిచ్చిన హామీలను మరిచిపోయాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# ప్రతి ఒక్కరి సంక్షేమమే బీజేపీ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాటి నుండి ఆగష్టు 5 వరకు విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు- సీడ్ బాల్ తయారీ చేయాలన్నారు. జూన్ 23 శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రతి పోలింగ్ బూతులో పుష్పాంజలి ఘటించాలన్నారు. జూన్ 25 నాటికి ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తి అయ్యాయి. క్రూరత్వం, ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన, చీకటి జ్ఞాపకాలు ఇప్పటికీ మన దేశంలో అలాగే ఉన్నాయి. మానవ హక్కుల ఉల్లంఘన జరిగింది. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి మాత్రం ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధినే ధ్యేయం. ప్రతిజిల్లాలో ప్రొఫెషనల్ సమావేశం, ఎగ్జిబిషన్ జూన్ 11, 12 లలో నిర్వహించాలి. ప్రతి మండలంలో వికసిత్ భారత్ సంకల్ప సభ జూన్ 13,14,15 తేదీలలో నిర్వహించాలి. నగరాల్లో వీధుల్లోని రచ్చబండల వద్ద జూన్ 16,17,18 తేదీల్లో నిర్వహించాలి. ఇంటింటి ప్రచారం జూన్ 15 నుండి 20 వరకు చెయ్యాలి' అంటూ తెలిపారు.

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)



కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసి ంచే మందుల్లేని మహమ్మారితో బాధపడు తున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలను కుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు.అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. అమరావతి: అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహళా లోకాన్ని కించపరిచిన జగన్‌రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని ఐటీ-, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజని సీఎం పదే పదే హెచ్చరించారని గుర్తు చేశారు. మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయరోగం నయం చేస్తాం. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. అమరావతిపై విషయం చిమ్మితే అది వెళ్లి తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుంది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం' అని లోకేశ్ హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్రాల్లో విషాద ఘటనలు

(మొదటి పేజీ తరువాయి)

ఆరుగురు నదీ స్నానానికి వెళ్లి గల్లంతయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజి ఎగువ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. గోదావరిలో స్నానానికి వెళ్లిన ఏడుగురు యువకులు ప్రమాదవశాత్తూ ప్రవాహవేగానికి కొట్టుకుపోగా.. ఒకరు మాత్రమే సురక్షితంగా బయటపడిగలిగారు. గల్లంతైన వారిలో నలుగురు యువకులు అంబటిపల్లికి చెందినవారు కాగా మిగతా ఇద్దరు కొర్లకుంట గ్రామస్థులు. కాగా, అంబటిపల్లికి చెందిన నలుగురూ ఒకే కుటుంబానికి చెందినవారని సమాచారం. ప్రమాద ఘటన గురించి తెలిసి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. జాలర్ల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. మహదేవపూర్ మండలం అంబటిపల్లి దగ్గరలో గల మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. అయితే, గల్లంతైన వారిలో అంబటిపల్లి గ్రామానికి చెందిన నలుగు యువకులు పత్తి మధుసూదన్, పత్తి శివ మనోజ్, తొగరి రక్షిత్, కర్నాల సాగర్, ఉండగా.. కొర్లకుంట గ్రామానికి చెందిన ఇద్దరు యువకులైన పండు, రాహుల్ గోదావరిలో ఈరోజు సాయంత్రం స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు గోదావరి నదిలో పడి గల్లంతు అయ్యారు. కాగా, విషయం తెలుసుకున్న మహాదేవపుర్ ఎస్ఐ పవన్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్నారు. గల్లంతమైన యువకుల కొరకు గాలింపు చర్యలు చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఇక, మేడిగడ్డ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. అధికారులకు వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు.

# రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు

- రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది
- రాష్ట్రపతి, ప్రధానికి ఫిర్యాదు చేస్తాం: సజ్జల



**అమరావతి,జూన్7(జర్నలిస్ట్ వార్త):** ఏపీలో వ్యవస్థలు గాడి తప్పాయి.. రాష్ట్రంలో జరుగుతోన్న క్రైమ్, ప్రస్తుత పరిస్థితినిప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్తాం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయ త్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో వైసీపీ నేతలతో కలిసి పరామర్శించిన సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఏర్పాటై ఏడాది అయ్యింది. ఎన్నికలకుముందు మా పాలన డిఫరెంట్ గా ఉంటుందన్నారు. ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రైవేటు- ఆర్మీలా తయారు చేసి ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారు.. తప్పుడు కేసులు పెడుతున్నారు.. రోజూ పది తప్పుడు కేసులు పెడుతున్నారంటూ విమర్శించారు. అరాచక శక్తులు, గూండాలు చేసే పనులు వీళ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్గనైజ్డ్ గా క్రైం చేస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుంది ఈ వ్యవహారం అంటూ సంచలన ఆరోపణలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇక, లక్ష్మీనారాయణ ఏ పార్టీ అన్నది కాదు.. కులాన్ని తీసుకొచ్చారు. అసలు డీఎస్పీకి సివిల్ మ్యాటర్ లో ఏం పని..? అని ప్రశ్నించారు.. ఫ్రెండ్లీ పోలీస్ మరిచి యాభై ఏళ్లక్రితం ఎమర్జెన్సీకి తీసుకెళ్తున్నారని విమర్శించారు. రక్షించాల్సిన వారే అరాచక శక్తి అయితే ఎవరు ఏం చెయ్యగలరు..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. శాతవసహన కాలేజీని అర్ధరాత్రి కూలగొట్టాల్సిన అవసరం ఏంటి..? దీని వెనుక టీ-డీపీ నేత ఉన్నారన్న ఆయన.. సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. నిజాయితీ ఉన్న పోలీసులు లూప్ లైన్ లో ఉన్నారు. లక్ష్మీనారాయణ ఘటపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.. తప్పులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తప్పుడు కేసులు, వేధింపులపై కోర్టులు, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.. ఇక, ప్రధాని మోడీ, రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు తీసుకెళ్తాం అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు..

## సంక్షేమమైనా... సహాయమైనా

# పొంగులేటి ముందంజ





**ఖమ్మం బ్యూరో/జూన్7(జర్నలిస్ట్ వార్త):** సంక్షేమమైనా... సహాయమైనా అందించడంలో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముందంజలో ఉంటారని ఆయన క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి శనివారం తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం, గొల్లగూడెం, ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్డు, మద్దులపల్లి, జలగంనగర్, నాయుడుపేట, కేబీఆర్ నగర్, రాజీవ్ గృహకల్ప, రెడ్డిపల్లి, ముత్తగూడెం ప్రాంతాల్లో ఇటీవల మృతి చెందిన 20మంది వ్యక్తుల కుటుంబాలను ఓదార్చి పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున ఒక్కో కుటుంబానికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ మంత్రిగా ఒకవైపు ప్రభుత్వం తరుపున సంక్షేమ కార్యక్రమాలను ప్రజల దరిచేర్చుతూనే ఇంకోవైపు తన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లోనూ ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు, బాణోతు కిశోర్, భూక్యా సురేష్ నాయక్, బండి జగదీశ్, అజ్మీరా అశోక్ నాయక్, వెంపటి రవి, తమ్మినేని నవీన్, కందుకూరు వెంకట నారాయణ, యాకుబ్, తిప్పిరెడ్డి వీరా రెడ్డి, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మహేశ్ , బానోతు దివ్య తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బారుగూడెంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన కార్యక్రమంలో దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



**నర్సంపేట/జూన్7(జర్నలిస్ట్ వార్త):** నర్సంపేటలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు నిర్వహించుకొన్నారు. శనివారం నర్సంపేట మండల ముస్లిం సోదరులు ఉదయం 8 గంటలకు మాదన్నపేట రోడ్డు ఈద్గాయందు పవిత్ర బక్రీద్ పండుగ నమాజును భక్తిశ్రద్ధలతో జామా మజీద్ ముఫ్తి మహబూబ్ చదివించారు అనంతరం పండుగ ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖ నాయకులు తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు షేక్ జావిద్ ప్రార్ధనలో పాల్గొని మాట్లాడుతూ బక్రీద్ నెలలో హచ్ యాత్ర జరుగుతుంది ఈ యాత్రకు ప్రపంచ నలీమూలల నుంచి ముస్లింలు హజ్ యాత్రకు వెళ్తారు ప్రతి సంవత్సరము బక్రీద్ నెలలో మాత్రమే హజ్ జరుగుతుంది త్యాగాలకు ప్రతిరూపం బక్రీద్ ప్రతి ముస్లిం తనలో ఉన్న చెడు అలవాట్లను చెడు నిర్ణయాలను చెడు ప్రవర్తనను మానుకోవడమే కూడా కుర్బానీ సమాజ సేవ మంచితనం మానవత్వం త్యాగ గుణం కలిగి ఉండడమే పండుగ ప్రాముఖ్యత జావిద్ అన్నారు అనంతరం కులమతాలక తీతంగా సోదర భావం తెలుపుకుంటూ ప్రేమతో అలింగణం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం పట్టణం లో ఉన్నటువంటి అబ్రస్తాన్ ముస్లిం స్మశానవాటికలకు కు వెళ్లి చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి సమాధులపై పూలు పెట్టి భగవంతునితో ప్రార్థిస్తారు అనంతరం వారి ఇండ్లకు వచ్చి కుర్బానీ జరిపి కుర్బానీ మాంసాన్ని పేద ప్రజలకు పండుగ సందర్భంగా అందిస్తారు ఈ కార్యక్రమంలో జమా మజీద్ కమిటీ అధ్యక్షులు నబీ కార్యదర్శి హబీబ్ అయుబ్ మసూద్ అలీ హుస్సేన్ ఎస్ డి జావేద్ ఎండి రబ్బాని ఎండి యూసుఫ్ ఎస్కే షరీఫ్ ఎస్ కే జాఫర్ ఎండి రజాక్ ఎండి మురుషోర్ ఎండి ఖలీల్ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ ర్యాంకర్ సింధుజాకు ఘన సన్మానం

**- ప్రతి విద్యార్థి సింధుజాను స్ఫూర్తిగా తీసుకోవాలి**



**వర్ధన్నపేట/జూన్7(జర్నలిస్ట్ వార్త):** నల్లబెల్లికి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన సింధుజా జేఈఈ అడ్వాన్స్ లో స్టేట్ సెకండ్ ర్యాంక్, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంకు సాధించడం చాలా గర్వకారణం అని, ప్రతి విద్యార్థి సింధు జాను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నంత చదువుల్లో రాణించాలని డిఆర్డిఏ- సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య నల్లబెల్లి జెడ్పిహెచ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ లు అన్నారు. శనివారం మండలంలోని నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో గోలి సింధు జాను, ఆమె తల్లిదండ్రులు కవిత బాబులను ఉపాధ్యాయులు గ్రామస్తులు పూలమాలలు, శాలువులతో ఘనంగా సన్మానించారు. ముందుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామైక్య సంఘాల ప్రతినిధుల సమన్వయ సహకారంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో గోలి కొమురయ్య, హెచ్ఎం రమేష్ లు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన సింధుజా ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యనభ్యసించి, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చెంగళ్ల శ్రీలత ఉపాధ్యాయులు టి కుమారస్వామి శ్రీనివాస్ వెంకటేష్ పిఎస్ ప్రధానోపాధ్యాయులు కర్ర వివో ఏలు కొండేటి సుమన్, అనిత వినోద్ వివో ప్రతినిధులు అంబాల మానస తక్కలపల్లి వనిత, కరోబార్ సుధాకర్ ఆశ వర్కర్లు పూలమ్మ రజిత పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు



**వేలేరు/జూన్7(జర్నలిస్ట్ వార్త):** పత్తి,వరి లాంటి తదితరుల పంటల సాగుబడిలో రైతులు తప్పనిసరిగా మెలకువలు పాటించాలని వరంగల్ వ్యవసాయసంచాలకులు డా,జి వీరన్న, డా, ఆర్ శ్రావణ్ అన్నారు. శనివారం వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో వేలేరు మండల వ్యవసాయ శాఖ అధికారి కవిత ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేతలు అనే కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా హాజరై మాట్లాడారు. వ్యవసాయంలో రైతులు రసాయన ఎరువులు, విత్తనాలు తీసుకునే ముందు షాపు యాజమాన్యం నుండి తప్పనిసరిగా రషీదులు తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు, ప్రత్తి పంట ప్రధానశాస్త్రవేత్త డా,జి. వీరన్న మాట్లాడుతూ ప్రత్తిలో అధిక దిగు బడి పొందటానికి పాటించవలసిని మెళకువల గురించి పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడమే కాకుండా నీటిని ఏవిదంగా ఆదా చేయాలో రైతులకు పలు సూచనలు చేశారు. వరి పంట శాస్త్రవేత్త డా, ఆర్ శ్రవన్ కుమార్ మాట్లాడుతూ వరిలో రైతులు విచక్షణా రహితంగా రసాయనాలు ఎరువులు వాడడం వలన వరికి కలిగే నష్టం గురించి గురించి వివరించడమే కాకుండా వ్యవసాయ గట్లపై చెట్లును పెంచి పర్యావరణాన్ని కాపాడాలని రైతులకి వివరించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి శిల్ప రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్..

- ముస్లింలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- బాంబులగడ్డ, చెల్పూర్ ఈద్గా లల్లో జరిగిన వేడుకలు



**గణపురం/జూన్7(జర్నలిస్ట్ వార్త):** త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం ఈద్ ఉల్-అధా (బక్రీద్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదరులకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శుభాకాంక్షలు తెలిపారు. భూపాలపల్లి బాంబులగడ్డ, గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని ఈద్గా లల్లో జరిగిన బక్రీద్ వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగానికి, సహనానికి, భక్తి విశ్వాసాలకు బక్రీద్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శాంతి, కరుణ, సహనం, సామరస్యం, ఐకమత్యం, సోదరభావం స్ఫూర్తితో ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భాగస్వామ్యం, దానధర్మం, గౌరవం, అవసరమైన వారికి సాయం చేయడం బక్రీద్ పండుగ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని సందేశాన్ని బక్రీద్ తెలుపుతుందన్నారు. బాంబులగడ్డ, చెల్పూర్ ఈద్గా లల్లో వివిధ అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తానని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**నర్సంపేట/జూన్7(జర్నలిస్ట్ వార్త):** ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాంమని పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శనివారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 21వ వార్డులో నేడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేటలో ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు, గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ దాదాపు అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ వేముల సాంబయ్య గౌడ్, 21వ వార్డు ఇంచార్జ్ కొంకిస అరుణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండి గిరి, కొంకిస కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలి

**- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**పర్వతగిరి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం మండలలోని రోళ్ళకళ్ళు, సాధ్యతండ, సోమారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాఠశాలను సందర్శించి బడిబాట కార్యక్రమం అమలు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడంతో పాటు మన ఊర్లో ఉన్న బడిని మనమే కాపాడుకోవాలని ఎమ్మెల్యే నాయకులకు,అధ్యాపకులకు సూచించారు. ఈ విద్య సంవత్సరానికి సరఫరా చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను సిద్ధం చేశారన్నారు. గతంలో విద్యా వ్యవస్థను నిర్లక్షం చేశారని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్,అధ్యాపకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

**ఐనవోలు/జూన్7(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి దంపతులు శనివారం మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొన్నారు. వారిని దేవాలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు పూర్ణ కుంభ స్వాగతం పలికి, శ్రీ స్వామి వారి దర్శనం అనంతరం స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. . ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, ఉప ప్రధాన అర్చకులు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేద పారాయణ దారులు గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జోషి, అర్చకులు పాతర్లపాటి నరేష్ ,నందనం మధు, భాను ప్రసాద్,దేవేందర్ పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ప్రణాళికలు



**సత్తుపల్లి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు ప్రణాళికలు రూపొందిస్తునట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సబ్ సిడిని రైతులు ఆయిల్ ఫామ్ సాగును పై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రణాళికలను రూపొందించారు. 2025- 26 సంవత్సరానికి రూ .56 కోట్లతో 14,500 ఎకరాలు నిర్ణయించారు. నాలుగేళ్ల కాలపరిమితితో ఆయిల్ ఫెడ్ ద్వారా 9250, గోద్రెజ్ ద్వారా 5250 ఎకరాలకు పంట సాగుకు కేటాయించారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారికి 100 శాతం వెనకబడిన తరగతులు , సన్న చిన్నకారు రైతులకు 90శాతం ఇతర రైతులకు 80శాంతం రాయితీలు కల్పిస్తుందన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**రాయపర్తి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు ముప్పిడి పెద్ద సంజీవ, సంపత్ ల తండ్రి ముప్పిడి యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం మృతుని కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతాకుల రంగారెడ్డి పరామర్శించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ అందజేశారు. మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్,గ్రామ పార్టీ అధ్యక్షులు మండల శ్రీధర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్,గుమ్మడిరాజ్ శ్రీనివాస్, చెన్నబోయిన యాకయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**రాయపర్తి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంతో పాటు మండలంలోని కాట్రపల్లి,కొండూరు,మైలారం జగన్నాథపల్లి, వెంకటేశ్వరపల్లి,పేరికేడు,కొత్తూరు,కొండాపురం గ్రామాలలో ఈద్ ఉల్ ఆదా(బక్రీద్) పర్వదినాన్ని ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని ఈద్గాలలో ముస్లింలు సామూహిక నమాజు చేశారు. అనంతరం ఇమామ్ సాములు మత పవిత్ర గ్రంథం ఖురాన్ బోధనలు, మత ప్రవక్త సల్లల్లాహి అలైహి వసల్లం ప్రవచనాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మసీద్-ఏ-నూర్, మసీద్-ఏ -ఆలంగీర్ ల ఇమామ్ సాబ్ లు మహమ్మద్ ఆసిఫ్, నియాజ్, సదర్ సాహెబులు మహమ్మద్ హుస్సేన్, అంజద్ ఖాన్, లాయక్ అలీ, అబ్దుల్ రహమాన్, చాంద్ మియా, భాషా మియా, అక్బర్, ఖాసీం, గౌస్ ఖాన్, రఫిక్, ఫేరోజ్ ఖాన్, అఫ్రోజ్, మహముద్, సలీం, షరీఫ్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు



# దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి సాగునీరు అందించాలి

- ఎల్కతుర్తి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వంద పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేయాలి
- అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి
- సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**ఎల్కతుర్తి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** అసంపూర్తిగా ఉన్న దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా దేవాదుల ప్రాజెక్టును పూర్తి చేసి రైతన్నను ఆదుకోవాలని అనేకసార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేలకు అధికారులకు విన్నవించిన కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రైతాంగానికి రబీ సీజన్లో చివరి ఆయకట్టుకు నీరు కాల్వల ద్వారా పోవడం లేదని, మధ్యలోనే గండ్లు పడి నీరు వృధాగా పోతున్నదని, వెంటనే ఈ సమస్యను పరిష్కారం చేయాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్,ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ చూపి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. ఉమ్మడి వరంగల్ కరీంనగర్ , మెదక్ జిల్లాలకు సరిహద్దుగా ఉన్న ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల దవాఖానగా ఏర్పాటుచేసి ప్రమాదాల గురైతే సకాలంలో ఆదుకునేలా తీర్చిదిద్దాలని కోరారు. దూరంగా వరంగల్ ఎంజీఎం ఉండడంవల్ల ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, దీనిని గమనించి ఇప్పటికే మంత్రి పొన్నం ప్రభాకర్ కు సిపిఐ కార్యకర్తలు నాయకులు దృష్టికి తీసుకోవడం జరిగిందని, వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ వంద పడగల దవాఖాన గా తీర్చిదిద్దుటకు కృషి చేయాలని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు ప్రభుత్వంలో కొనసాగినా అర్హులైన పేదలకు ఇండ్లు అందక దుర్భర జీవితం గడుపుతున్నా పట్టించుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందారవి, ఈ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిమంది వరకే ప్రారంభించినా ఇంకా అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి పేదవారిని ఆదుకోవాలని సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. రేషన్ కార్డు లేక దరఖాస్తులు చేసుకున్న వారికి అందేలా అధికారులు కృషి చేయాలని, ప్రభుత్వం వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల . కగార్ పేరుతో మావోయిస్టులను ఏరివేస్తామని ఎన్ కౌంటర్ ల ద్వారా చంపడంతో మావోయిస్టులు స్వయంగా శాంతి చర్చలు జరపాలని కోరగా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయలేదని, కగార్ వెంటనే ఆపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపి శాంతిని నెలకొల్పాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ ధనవంతులు ధనవంతులుగా మారిపోతున్నారు పేదవాడు మరింత పేదవాడుగా కొనసాగుతా ఉన్నారని,దారిద్ర దిగవరేఖకు సుమారు 30 శాతం నుండి 40 శాతం వరకు ఉన్నారని, ప్రజలు రెండు పూటలా భోజనం చేయలేని దుస్థితిలో జీవిస్తున్నారని, విద్యా, వైద్యం పూర్తిగా ప్రైవేట్ కార్పొరేట్ రంగంలో చేతుల్లోకి వెళ్లిపోయిందని, విద్యను వైద్యమును కొనుక్కునే దిశగా దేశంలో పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు జాతీయ చేసిన వాటిని లాభాల్లో ఉన్న సంస్థలను కూడా కార్పొరేట్ రంగానికి కట్టబెట్టి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తూ ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయి జాతీయవాదం పేరుతో దేశ పౌరులను విభజించి వారి జీవితాలతో ఆడుకుంటున్నారని, భారత రాజ్యాంగాన్ని అమలు చేసే దిశగా కొనసాగడం లేదని, భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని లౌక్యవాదాన్ని కాపాడ కోసం ప్రజలు ఐక్యతను చాటాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యదర్శి శనగరపు రాజకుమార్, సహాయ కార్యదర్శి గడ్డం రాజనర్సు, సిపిఐ మండల నాయకులు తండముండయ్య,బొంత మల్లయ్య.. ఆరేపల్లి చంద్రమౌళి,కర్రే రామస్వామి, మిట్టపల్లి ఆనందం పాల్గొన్నారు.





## తల్లాడలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

**తల్లాడ/జూన్7(జర్నలిస్ట్ వార్త):** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు శనివారం తల్లాడలో ఘనంగా జరుపుకున్నారు. తల్లాడతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ పండుగను ముస్లిములు వేడుకగా జరుపుకున్నారు. తల్లాడలోని మసీదుల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం మత పెద్దలు తమ పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ ను బోధించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ముస్లిం మత పెద్దలు షేక్ ఈసూబ్, షేక్ మస్తాన్, షేక్ పాషా, షేక్ నిజాం, షేక్ మౌలిసా, షేక్ బాబా, షేక్ డాక్టర్ సైదా, షేక్ జానీ, షేక్ అక్బర్, షేక్ సలీం, షేక్ నాగుల్, షేక్ మెహరాజ్, షేక్ లాల్ మియా, షేక్ మజార్, షేక్ బడే మియా, షేక్ జాన్ పాషా, షేక్ సలీం, షేక్ మజార్, షేక్ మున్నా, షేక్ ముస్తఫాలు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమి పూజ



**పర్వతగిరి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని కొంకపాక గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్యదైవం శ్రీ పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం శనివారం నిర్వహించగా ముఖ్య అతిధులుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఎన్నారై కన్వీనర్ శానబోయిన రాజకుమార్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి ముదిరాజ్ , వరంగల్ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు చొప్పరి సోమన్న ముదిరాజ్ జిల్లా డైరెక్టర్ అల్లాడి నరసయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండలం ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు రావుల రాజు ముదిరాజ్. మండల యువత అధ్యక్షుడు పిట్టల రాజు ముదిరాజ్, పర్వతగిరి టౌన్ అధ్యక్షుడు నిరటి వెంకన్న ముదిరాజ్ , మండల ఉపాధ్యక్షులు అల్లాడి ఎల్ల స్వామి మండల కార్యదర్శి గుర్రం యాదగిరి యువత ఉపాధ్యక్షులు దండు అశోక్ ముదిరాజ్, అల్లాడి యాదగిరి కొండ సమ్మయ్య, అధ్యక్షుడు బండారి దేవేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## మోటకొండూరులో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

**యాదాద్రి జూన్7(జర్నలిస్ట్ వార్త):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకోండుర్ మండలం మరియు పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానుర్ బాబా. జిల్లా ప్రజలకు జర్నలిస్టు మిత్రులకు, అధికారులకు, అనధికారులకు బంధుమిత్రులకు, అభిమానులకు శ్రేయోభిలాషు లకు, పోలీస్ శాఖకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# మోడీ ప్రభుత్వంలోనే ప్రజల సంక్షేమం



**వర్ధన్నపేట/జూన్7(జర్నలిస్ట్ వార్త):** మోడీ ప్రభుత్వం లోనే ప్రజల సంక్షేమ మని మండల కార్యాల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి అన్నారు. భారతీయ జనతా పార్టీ 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం – వర్ధన్నపేట మండలం కార్యాశాల శనివారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో వర్ధన్నపేట మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యాల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం – సంకల్పంతో సహకారం మండల కార్యాశాల నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని బిజెపి మండల అధ్యక్షురాలు కొండేటి అనిత చేతుల మీదుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్శాలకు విశిష్ట అతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు సీతారాం నాయక్ గారు హాజరై నరేంద్ర మోడీ గారు ప్రపంచ దేశాలలో మన దేశ గౌరవ ప్రతిష్టలను ఏ విధంగా బోధిస్తున్నారు, తాను అధికారంలోకి వచ్చిన తర్వాత నుండి ఇప్పటివరకు అభివృద్ధి సంక్షేమ రంగాలలో ఏ విధంగా దోచుకుపోతున్నారు. ఈ కార్యక్రమము ముఖ్యఅతిథిగా తాళ్ల పెల్లి కుమారస్వామి హాజరై మాట్లాడుతూ పార్టీ ఈ కార్యశాల ద్వారా సంస్థాగత నిర్మాణంలో భాగంగా బూత్ కమిటీల పై సమీక్ష నిర్వహించి, నూతనంగా ఎన్నిక కాబడిన మండల కార్యవర్గం,శక్తి కేంద్రం ఇన్చార్జిలను పరిచయం చేస్తూ, రానున్న రోజుల్లో పార్టీని బలోత్పత్తి చేయడంలో వారు నిర్వహించవలసిన కీలక బాధ్యతలను ఈ సందర్భంగా వారికి వివరించారు. ఈ జూన్ మాసంలో నిర్వహించాల్సిన అంతర్జాతీయ యోగా దినోత్సవం పండిత్ దీన్ దయాలు ఉపాధ్యాయ ఫలితాలు ఇలాంటి అతి ముఖ్యమైన కార్యక్రమాలను బూతు స్థాయిలో ప్రతి ఒక్కరు పాల్గొని నిర్వహించాలని తెలియజేశారు. అధికార పార్టీ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలలో అర్హులైన లబ్ధిదారులను విస్మరించి, అనర్హులైన వారికి అవకాశం కల్పించినట్లయితే వాటిని నిలదీసి ప్రశ్నించాల్సిన బాధ్యత స్థానికంగా ఉండే కార్యకర్తలు మరియు నాయకులదేనని ఇలాంటి పరిస్థితులలో సరైన లబ్ధిదారులకు న్యాయం చేసే వరకు కార్యకర్తలు పోరాడాలని బూతు స్థాయిలో కార్యకర్త చేస్తున్నటువంటి పనుల వల్లనే పార్టీకి బలం చేకూరుతుందని స్థానిక ఎలక్షన్లలో పార్టీ గెలుపుకు కూడా ఇవి కారణమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, పట్టణ మాజీ అధ్యక్షులు పెద్దూరి రాజ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఆకోజు సాంబయ్య, మండల కార్యవర్గ సభ్యులు శక్తి కేంద్రం ఇన్చార్జీలు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ**




**నర్సంపేట/జూన్7(జర్నలిస్ట్ వార్త):** ప్రజాసమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గంమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ అన్నారు. శనివారం నర్సంపేటలో సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండో రోజు పట్టణంలోని గ్రీన్ రిసార్ట్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి సీ హెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గం అని అన్నారు. కేంద్రం లోని మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన తీసుక రావడానికి బిజెపి నాయకత్వం లోని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రం లో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని, ప్రధానంగా రైతు రుణమాఫీ, రాజీవ్ యువ వికాసం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయడం లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. బిజెపి దేశంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. మనిషి ఏం తినాలో, ఏ బట్టలు వేసుకోవాలో బిజెపి నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు. హిందువుల పేరుతో మత రాజకీయాలు చేస్తూ హిందువులపై అదనపు ఆర్థిక భారాలు మోపడం ఏమిటి అని ప్రశ్నించారు. ప్రతి ఎన్నికల సమయంలో భావోద్వేగాలను రెచ్చగొట్టే పనిలో బిజెపి నేతలు వున్నారని విమర్శించారు. నూతన ఆర్థిక విధానాలతో దేశంలో సంక్షోభం ఏర్పడింది అని, మరోవైపు ప్రజలు ఉద్యమాల్లోకీ రాకుండా మతాన్ని ముందుకు తెచ్చి దేశ ప్రజలతో బిజెపి నేతలు ఆటలు ఆడుతున్నారని వారు ధ్వజమెత్తారు. హామీల అమలుకు ప్రజా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల సింగారపు బాబు,భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి ముంజాల సాయిలు ఆరూరి కుమార్, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, ఎండి బషీర్, వి దుర్గయ్య, యారా ప్రశాంత్, పట్టణ కమిటీ సభ్యులు మండల, ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

# ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్యా: జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్

**భూపాలపల్లి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్యా అందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ అన్నారు. శనివారం భూపాలపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ 2వ రోజు బడిబాట కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జంగేడు ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు 551/600 సాధించిన విద్యార్థి కె. అజయ్ ను సన్మానించారు, అనంతరం వారు ప్రధానోపాధ్యాయులు సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించారు. వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు, బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక విద్య, క్రీడా, సాంస్కృతిక తదితర అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు, ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు,మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు, ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం పెంచాలని ఆయన కోరారు, అనంతరం ఉపాధ్యాయులు చేపట్టిన ఇంటింటి బడి ఈడు పిల్లలను గుర్తించే కార్యక్రమంలో పాల్గొని బడి ఈడు పిల్లలు, గ్రామస్తులతో చదువు యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడారు విద్యార్థులను చదువు వైపు మళ్ళించే విధంగా చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అజ్మీర దేవా, జిల్లా సామాజిక సమన్వయకర్త సామల రమేష్, క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, ప్రణాళిక సమన్వయకర్త దుప్పటి రాజగోపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు ప్రధానోపాధ్యాయులు సి హెచ్.అశోక్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, విద్యావంతులు, తదితరులు పాల్గొన్నారు.





# మహిళ ఎస్సైతో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురు అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

**కల్లూరు/జూన్7(జర్నలిస్ట్ వార్త):** విధినిరవహణలో వున్న కల్లూరు పోలీస్ స్టేషన్ మహిళ ఎస్సై హరిత తో దురుసుగా ప్రవర్తించిన ఏడుగురిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు శనివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. తల్లాడ గ్రామానికి చెందిన రాయల రామారావు తో పాటు కొంతమంది యువకులు శుక్రవారం సాయంత్రం మద్యం మత్తులో కల్లూరు పట్టణం ఎన్నెస్పీ క్రాస్ రోడ్డులోని చౌదరి హెూటల్ వద్దకు వచ్చి గొడవ చేస్తున్నారని హెూటల్ యజమాని మాగంటి బోసుబాబు కల్లూరు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదుచేయగా క్రైమ్ నెంబరు 102/2025 యూ/స్ 329(4), 296(బి), 79, 189 (2) ఆర్/డబ్లు 190 బి ఎన్ ఎస్ కేసు నమోదు చేసి, అట్టి కేసు విచారణ నిమిత్తం ఘటన ప్రాంతానికి ఎస్సై వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న రాయల రామారావు,తన అనుచరులతో మరల హెూటల్ వద్దకు వచ్చి సాక్ష్యాలుగా ఉన్న హెూటల్ సిబ్బందిని మరియు యజమానిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పినట్లయితే ఇబ్బందులకు గురి చేస్తానని హెూటల్ నడవనివ్వనని హెూటల్ ముందు కుర్చీ వేసుకుని కూర్చుని న్యూసెన్స్ చేస్తున్నాడనే సమాచారంతో ఎస్సై తన పోలీస్ సిబ్బందితో హెూటల్ వద్దకు వెళ్ళిగా ఎస్సై ఎదురుగానే రాయల రామారావు ఏరాము తో పాటు అతని అనుచరులు మద్యం మత్తులో గొడవ చేస్తున్నారని, వారిని అక్కడి నుండి పంపించి కేసు విచారణ చేయాలనే ఉద్దేశ్యంతో ఎస్సై వారిని పంపించే ప్రయత్నం చేస్తున్న క్రమంలో రాయల రామారావు ఏ రాము, అతని అనుచరులు డ్యూటీలో ఉన్న మహిళా అధికారి విధులకు ఆటంకపరుస్తూ దౌర్జన్యంగా దాడి చేసి బెదిరింపులకు దిగారని తెలిపారు. ఈ నేపథ్యంలో కల్లూరు ఎస్సై ఫిర్యాదు మేరకు సీర్.ఎన్ వో -103/2025 యూ 1స్ 74, 189, 191 (2), 195, 132, 351(2) 2/2 190 బి ఎన్ ఎస్. సీ 7 (1) మరో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మొత్తం పదిమందిపై కేసు నమోదు కాగా ప్రధాన నిందుతుడు రాయల రామారావు తో పాటు మొత్తం ఏడుగురిని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాయాల రామారావు పై తల్లాడ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయిందని తెలిపారు.



# గుడ్ వైఫ్ వెబ్ సీరిసితో వస్తోన్న ప్రియమణి

ఒక్కప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా చక్రం తిప్పిన ప్రియమణి.. ప్రజెంట్ రీ ఎంట్రీ ఇచ్చి సిల్వర్ స్క్రీన్, స్మాల్ స్క్రీన్, డిజిటల్ స్క్రీన్ అని తేడాలు చూడడం లేదు. తనకు నచ్చిన కథలు ఎక్కడ లభిస్తే అక్కడ యాక్ట్ చేస్తుపోతుంది. రీసెంట్ గా 'ది ఫ్యామిలీ మ్యాన్' సీజన్ ఆమెకు మంచి గుర్తింపు తెచ్చి పెట్టగా.. తాజాగా 'గుడ్ వైఫ్' అనే వెబ్ సిరిస్ తో రాబోతుంది ప్రియమణి. అమెరికన్ వెబ్ సిరీస్ 'ది గుడ్ వైఫ్' ఆధారంగా ఈ వెబ్ సిరీస్ రూపొందినట్లు- సమాచారం. సెక్స్ కుంభకోణంలో చిక్కుకున్న తన భర్తను రక్షించేందుకు ఓ మాజీ లాయర్ చేసిన పోరాటం నేపథ్యంలో అదిరిపోయే థ్రిల్లింగ్, ఎమోషనల్ డ్రామాగా ఉండనుంది. త్వరలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ సిరీస్ కు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు. కాగా ఈ మూవీలో ప్రియమణి లుక్ చాలా డిఫరెంట్ గా ఉంది. సాధారణంగా పాన్ ఇండియా రిలీజ్ అంటే హిందీతో పాటు- దక్షిణాది భాషలైన తెలుగు, తమిళ, కన్నడ, మలయాళంలో ఇలా విడుదల చేస్తూ వస్తున్నారు. కానీ ఇప్పుడు ఈ సిరీస్ రిలీజ్ అంతకు మించి అని చెప్పాలి. హిందీ, తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ భాషలతో పాటు- మరాఠీ, బెంగాలీలో కూడా సిరీస్ స్ట్రీమింగ్ చేయనున్నట్లు- జియో హాట్ స్టార్ ఓటీటీ పేర్కొంది.

# దేవిక అండ్ దానీ ఫ్యామిలీ వెబ్ సీరిస్ పవర్‌ఫుల్ రోల్‌లో రీతూవర్మ



టాలీవుడ్‌లో అనతి కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న హీరోయిన్ రీతూ వర్మ. రీసెంట్ గా 'మజాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న ఈ అమ్మడు ప్రజెంట్ 'దేవిక అండ్ దానీ' అనే వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఇది ఆమె నటించిన తొలి వెబ్ సిరీస్. దర్శకుడు బి.కిశోర్ రూపొందించగా, సుధాకర్ చాగంటి నిర్మాతగా వ్యవహరించారు. సూర్య వశిష్ట, శివ కందుకూరి, సుబ్బరాజు తదితరులు ముఖ్య పాత్రలు పోషించిన ఈ వెబిసిరీస్, ఈ నెల 6న ప్రముఖ ఓటీటీ- వేదిక జియో హాట్ స్టార్ లో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియా సమావేశం అయ్యారు మూవీ టీమ్ ఈ సందర్భంగా రీతూ వర్మ మాట్లాడుతూ.. 'ఇలాంటి కాన్సెప్ట్‌తో సిరీస్ చేయాలని నేనెప్పటి నుంచో అనుకుంటు-న్నా. ఈ క్రమంలోనే 'దేవిక అండ్ డానీ' లాంటి నిజాయితీతో కూడిన కథ నా దగ్గరకు వచ్చింది. ఇందులో నటించడం నా అదృష్టంగా భావిస్తున్నా. దర్శకుడు కిశోర్ దీన్ని అద్భుతంగా తెరకెక్కించారు. సాధారణంగా ఊర్లో ఉండే అమ్మాయిల్ని.. ఈ పని చేయి, ఆ పని చేయకని ఆంక్షలు పెడుతుంటారు. అలాంటి వాళ్ళు బయటకు వెళ్తే ఎలా మారతారనే విషయాన్ని ఈ సిరీస్‌ల్లో చక్కగా చూపించారు. చాలా మంది అమ్మాయిలను చుట్టు- పక్కల ఉండేవాళ్లు.. నువ్వు ఏం చేయలేవు. సాధించలేవు అని నిరుత్సాహ పరుస్తున్నారు. అలాంటి అమ్మాయిలకు ఈ 'దేవిక అండ్ దానీ' వెబ్‌సిరీస్ ఓ నమ్మకాన్ని ఇస్తుంది' అని రీతూ తెలిపింది.

# సిద్ధూ జొన్నలగడ్డ పెద్ద మనసు

## పారితోషికంలో సగం రిటర్న్



సిద్దు జొన్నలగడ్డ పెద్ద మనసు చాటుకున్నాడు. ఇచ్చిన పారితోషికంలో సగం తిరిగి ఇచ్చేసి నిర్మాతను ఆదుకున్నాడు. 'బొమ్మరిల్లు' భాస్కర్ దర్శకత్వంలో, సిద్దు జొన్నలగడ్డ హీరోగా వచ్చిన చిత్రం 'జాక్'. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' వంటి వరుస హిట్స్ తర్వాత సిద్ధూ నటించిన ఈ మూవీ, ప్రేక్షకుల అంచనాలను తలకిందులు చేస్తూ అనూహ్యంగా ఊహించని విధ్ధంగా ఫ్లాప్ అయ్యింది. నైజాం తో పాటు- కొన్ని ఏరియాల్లో డిస్ట్రిబ్యూటర్లు చాలా లాస్ అయ్యారు. ఈ నేపథ్యంలో నిర్మాతను ఆదుకోవడానికి హీరో ముందుకు వచ్చారు. జాక్' సినిమాకు గాను సిద్దు జొన్నలగడ్డ ఎనిమిది కోట్ల రూపాయల పారితోషికం అందుకోగా, తాజా సమాచారం ప్రకారం తన పారితోషికం నుంచి సగం, అంటే 4 కోట్ల రూపాయలు నిర్మాతకు తిరిగి ఇచ్చి, తన పెద్ద మనసును చాటు-కున్నాడు. ఈ చర్య సినీ పరిశ్రమలో అరుదైన, ఆదర్శనీయమైన ఉదాహరణగా నిలిచింది. సిద్దు ఈ విధమైన బాధ్యతాయుతమైన, నీతిగల నిర్ణయంపై.. నెటిజన్లు, సినీ ప్రముఖులు, అభిమానులు అందరూ ఆశ్చర్యపోయి, అతని మంచితనాన్ని ఆకాశాని కెత్తేస్తున్నారు. సోషల్ మీడియాలో సిద్దు గురించి ప్రశంసలు కురుస్తున్నాయి. 'సిద్దు లాంటి నటు-లు నిర్మాతలకు అండగా నిలిస్తే, సినీ పరిశ్రమ మరింత విజయవంతమవుతుంది' అని అభిమానులు, విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ చర్య సిద్దు జొన్నలగడ్డను కేవలం ఒక నటు-డిగా కాక, ఒక బాధ్యతాయుతమైన వ్యక్తిగా, సినీ పరిశ్రమకు ఆదర్శంగా నిలిపింది.



# అందానికి నిర్వచనం ఆషికా రంగనాథ్!

తెలుగు తెరపైకి చాలామంది అందమైన కథానాయికలు వచ్చారు .. అలరించారు. అందం విషయంలో .. ఆకర్షణ విషయంలో ఒకరితో ఒకరిని పోల్చలేం. విశాలమైన కళ్లతో ఒకరు .. చక్కని చిరునవ్వుతో మరొకరు .. ఆకర్షణీయమైన రూపంతో ఇంకొకరు .. ఇలా ఒక్కొక్కరూ ఒక్కో విశేషంతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ వచ్చారు. అలా నాజూకుదనం వైపు నుంచి ఆకట్టుకున్న కథానాయికగా ఆషికా రంగనాథ్ కనిపిస్తుంది.'అమిగోస్' సినిమాతో ఆషికా రంగనాథ్ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. పాలరాతి శిల్పం లాంటి ఈ బ్యూటీని చూసిన మరుక్షణమే కుర్రాళ్లంతా ఆమె అభిమానులుగా మారిపోయారు. అందానికి నిర్వచనం ఆమెనే అని ఫిక్స్ అయ్యారు. 'నా సామిరంగ' సినిమాతో ఆమెకి భారీ విజయాన్ని కట్టబెట్టారు. 'విశ్వంభర'లో ఆమె పాత్ర ఎలా ఉండనుందా? ఆమె ఎలా కనిపించనుందా? అనే ఒక కుతూహలంతో వెయిట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె రవితేజ సరసన మెరవనున్నట్టుగా ఒక టాక్ వినిపిస్తోంది.రవితేజ - కిశోర్ తిరుమల కాంబినేషన్లో ఒక సినిమా రూపొందనుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకి సంబంధించిన సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సినిమాలో ఇద్దరు కథానాయికల అవసరం ఉందట. అందువలన ఆషికా రంగనాథ్ .. కేతిక శర్మలను ఎంపిక చేసినట్టుగా చెబుతున్నారు. ఈ సినిమాకి 'అనార్కలి' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారట. ఈ సినిమాతో మరో పెద్ద ప్రాజెక్టు ఆషికా ఖాతాలో చేరిపోయినట్టే

# మహిళా ఎస్సైపై దాడిని ఖండించిన బీజేపీ నాయకులు

## - దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

**సత్తుపల్లి/జూన్7(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి: మద్యం మత్తులో కల్లూరు లో స్థానిక మహిళా ఎస్సై హరిత పై దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలను కఠినంగా శిక్షించాలని శనివారం,బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సత్తుపల్లి బీజేపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ మాట్లాడారు. ఒక మహిళా ఎస్సైకి రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని భారతీయ జనతా పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎస్సైపై జరిగిన దాడిని ఖండిస్తూ బీజేపీ నాయకులు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేయగా, వాటిపై స్థానిక కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి కార్యకర్తలను బెదిరించటం తీవ్రంగా ఖండించాల్సిన అంశమని తెలిపారు. కార్యకర్తల జోలికి వస్తే ఉపేక్షించేది లేదన్నారు. నియోజకవర్గ కన్వీనర్ వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా ,అధికార ప్రతినిధి పడగల మధుసూదన్ రావు, రూరల్ మండల అధ్యక్షులు సాలి శివకృష్ణ,టౌన్ అధ్యక్షులు బానోతు విజయ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నరేష్, మట్టా ప్రసాద్, నల్లమోతు నాని, పాలకొల్లు శ్రీనివాస్, మందా శివ, బట్టి శివసాయి,ఉబ్బ కిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ బర్త్‌డే విషెస్ చెప్పిన ఎన్టీఆర్, ప్రభాస్

తొలి సినిమాతోనే తన ప్రత్యేకతను చాటుకొని కేజీఎఫ్‌తో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు దర్శకుడు ప్రశాంత్ నీల్. 'సలార్'తో తన టాలెంట్‌తో అంతర్జాతీయంగా ప్రశంసలు అందుకున్నారు. జూన్ 4న ఆయన పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ , ప్రభాస్‌లు విషెస్ చెప్పారు. మీ మాటల కంటే.. మీ విజన్ ఎక్కువగా మాట్లాడుతుంది. తెరపై మీ మ్యాజిక్ చూసేందుకు సిద్ధంగా ఉన్నాం' అని ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో 'సలార్'తో సూపర్ హిట్‌ను అందుకున్న ప్రభాస్ కూడా విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే మై సలార్. సలార్ పార్ట్2లో మరింత విధ్వంసం చేయడానికి ఎదురుచూస్తున్నా. లవ్యూ అని తన ఇన్‌స్టాలో పోస్ట్ పెట్టారు. నిర్మాణ సంస్థలు కూడా ప్రశాంత్ నీల్ ఫొటోలు షేర్ చేస్తూ విషెస్ చెబుతున్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో తీయనున్న సినిమాతో ప్రశాంత్ నీల్ బిజీగా ఉన్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ముస్తాబవుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 25న ప్రేక్షకుల ముందుకురానుంది. దీని తర్వాత 'సలార్ 2' పనులు ప్రారంభించే అవకాశం కనిపిస్తోంది. ఇక 18 ఏళ్ల తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కప్పు గెలవడంపై ప్రశాంత్ నీల్ భావోద్వేగానికి గురయ్యారు. ఆనందంతో ఎగిరి గంతేశాడు. ఈ వీడియోను ఆయన సతీమణి లికితా రెడ్డి ఇన్‌స్టాలో షేర్ చేస్తూ.. 'క్రేజియెస్ట్ క్రికెట్ ఫ్యాన్‌కు ఇది పర్‌ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్' అంటూ రాసుకొచ్చారు.

